
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
1 జులై 2024
పేజీలు : 08
Follow :

# ప్రభుత్వ భూమిలో యథేచ్ఛగా
# రియల్ దందా


Notification of Government Lands
In exercise of powers confirmed under sub-Section 1 Section 22 A of the Regn.Act, 1908 ( Central Act 16 of 1908 as subsequ... amended by the Regn( AP Amendment) Act 1999 (AP Act 4 of 1999) The Governor AP here by declares the Regn of documents ... Regn of documents of immovalbe properties mentioned below as opposed to public policy.

Shankarapur Village

| Sl. No. | Sy. No. | Classification | Extent Ac. Gts. | Boundaries East | West | North | South | Name of the Owner | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5a | 5b | 5c | 5d | 6 | 7 |
| 1 | 1/2 | Kharij khata | 2-00 | Village | 28 | Village | 2 & 3 | House site | Patta as per S... |
| 2 | 21 | Kancha Sarkari | 13-36 | 22 | 22 | 20 | V.B.Nandi pally Kancha | Agriculture enchroachment | Patta as per ... |
| 3 | 22 | do | 12-30 | 24 | 21 | 20 | V.B. Nandi. Pally | Agriculture enchroachment | Patta as per |
| 4 | 24/1 | Gairan | 30-00 | Road | Nandu Pally | 20 & Village | Sangiguda Sivar | Agriculture enchroachment | Patta as per |
| 5 | 24/2 to 4 | do | 27-06 | Road | do | 20 & Village | do | Assigned | as per se... |
| | | do | 20-00 | 1, 2, 11 | 25, 26, 24 | 199 | 20, 24 | 8-00 Pt Road, 0-20 School, 0-10 Temple, 11-10 Enchroachment | |
| | | do | 4-28 | 1, 2, 11 | 25, 24 | 20 | 23 | Assigned | |
| | | Wakf | | | | | | Wakf | |
| | | | 116-18 | | | | | | |

- నిషేధిత జాబితాలో 20 ఎకరాల లావుణి భూమిలో వెంచర్, చుట్టుముట్టు ప్రహరీ గోడ నిర్మాణం.
- ప్రభుత్వ భూమిలోంచి రోడ్డు వేసి వెంచర్‌కు దారి.
- నిషేధిత జాబితాలో ఉన్న 20 ఎకరాల లావుణి భూమి రిజిస్ట్రేషన్ ఎలా అయింది.???
- ఇందులో పాత్రధారులు ఎవరు? సూత్రధారులు ఎవరు ?

## దర్జాగా వెలిసిన రియల్ ఎస్టేట్ కార్యాలయం.. అక్రమ వ్యాపారం జోరు





**శంషాబాద్, జూన్ 30 (జనంసాక్షి) :**
ప్రభుత్వ భూమిని కాపాడవలసిన బాధ్యత రెవెన్యూ అధికారుల దే అంటు శంకరాపురం గ్రామస్తులు వాదిస్తున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని శంకరాపుర్ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 24 లో 57 ఎకరాలు ప్రభుత్వ లావుణి భూమి ఉంది. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు, దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు లావుణి భూమిపై కన్ను పడింది. 20 ఎకరాలు బిట్టును చూసుకొని గ్రామంలో ఓ బడా బాబు అండదండలతో దళితులు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించే భూమిపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడింది. రోడ్డుకు దగ్గరగా ఉన్న సర్వే నంబర్ 24 లావుణి భూమిని ఎలాగైనా సొంతం చేసుకోవాలని ఆశ పెరగడంతో, గత కొంత కాలం నుంచి ప్రభుత్వ భూములను గుర్తించిన ప్రభుత్వం మళ్ళీ తీసుకుంటుందని ఒక పుకారును గ్రామంలో విస్తరింపజేశారు. దాంతో భూములు ఉన్నవారు భయాందోళన గురి కావడంతో అదే అదునుగా చూసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎంతో కొంత ముట్ట చెప్పి కబ్జా నుంచి వెళ్లగొట్టారు. ఆ తర్వాత లావుణి భూమిని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రిజిస్ట్రేష చేయించారు. 20 ఎకరాల లావుణి భూమి చుట్టుముట్టు భారీ బౌండరీ వాళ్ళను ఏర్పాటు చేశారు. బౌండ్రి వాల్ లోపల వెంచర్ నిర్మాణం చేపట్టారు. వెంచర్ లోపలికి వెళ్లే ప్రభుత్వ భూమిలో రోడ్డు వేసి వాడుకుంటున్నారు. గ్రామస్తులు ➤ మిగతా 4లో..

### సేవా ముసుగులో అక్రమ వెంచర్లు,
# అక్రమ నిర్మాణాల తతంగం

- 111 జీవో నియమాలకు విరుద్ధంగా అక్రమ వెంచర్. ఆపై అక్రమ నిర్మాణాలు.
- గుట్టు చప్పుడు కాకుండా ఇంటి నెంబర్లు.
- ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు.
- ఇలాగే కొనసాగితే జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామన్న స్థానికులు.



4



## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం

- "డాక్టర్స్ డే" సందర్భంగా ట్రినిటీ హాస్పటిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
- డాక్టర్లు ఎస్ డి ఎస్ రాజు, తెన్నేటి ప్రగతి



3

### ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ప్రతి
# ఒక్కరికీ ఆదర్శప్రాయం

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా
- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిడి వేణుగోపాల్ రెడ్డి
- ఘనంగా తట్టిఅన్నారంలో బాలసుబ్రహ్మణ్యం 78 వ జయంతి వేడుకలు

4

### వన మహోత్సవంలో మాజీ మేయర్, మేయర్

# అనుచరుల బాహాబాహి





- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలోనే ఇరు వర్గాలు అనుచరుల బాహాబాహీ
- ఒకరిపై మరొకరు దాడి చేశారంటూ ఇరువర్గాలు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- నాతో దురుసుగా ప్రవర్తించారు
- కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానంలో మద్దతు తెలుపకపోవడం తోనే కక్ష గట్టి దాడి చేశారు
- మేయర్ లతా ప్రేమ్ గౌడ్

**రాజేంద్రనగర్, జూన్ 30(జనం సాక్షి) :**
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి అండ్ టి కాలనీ లో వన మహోత్సవ కార్యక్రమం జరుగుతుండగా ప్రస్తుత మేయర్ మాజీ మేయర్ల అనుచర వర్గంలో మధ్య బాహాబాహీ జరిగింది. ఇదంతా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలోనే జరగడం అక్కడి ప్రజలకు ఆశ్చర్యానికి గురిచేసింది. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మేయర్ తో కలిసి మొక్కలు నాటుతున్న క్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్ అనుచర వర్గం మహిళా మేయర్ అని చూడకుండానే మేయర్ కు అడ్డుగా ఉండి ఫోటోలకు ఫోజులు ఇస్తున్న క్రమంలో మేయర్ కు అడ్డు తప్పుకోవాలని మేయర్ అనుచర వర్గం అనడంతో నే ఇరువర్గాల మధ్య మాట ల యుద్ధం పెరిగి బాహాబాహి తో ఒకరినొకరు రక్తస్రావం అయ్యేలా పిడుగులు గుద్దుకున్నారు. మాజీ మేయర్ వర్గం అనుచరుడు హరీష్ గౌడ్, 5వ వార్డు
కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి లకు స్వల్ప రక్తస్రావాలు కాగా, ఒకటో వార్డు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ కు మూకుమ్మడి దాడిలో షర్టు చినిగిపోయింది.ఇరు వర్గాల వారు తమపై దాడి జరిగింది అంటూ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమపై మాజీ మేయర్ అనుచర వర్గం దాడి చేశారంటూ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, శ్రీనాథ్ రెడ్డి లు రాజేంద్రనగర్ పిఎస్ లో ఫిర్యాదు చేయగా, మేయర్ లతా ప్రేమ్ గాడ్ వర్గీయులే తమపై దాడి చేసి, దౌర్జన్యంగా పోలీసులకు ఫిర్యాదు చేశారని , నాపై దాడికి కారణం గతంలో సర్వే నెంబర్ 72 లో స్మశాన వాటిక స్థలం కబ్జాకు పాల్పడుతున్నారని దీనిపై ప్రశ్నిస్తే నాపైనే కక్ష కట్టుకొని దాడి చేశారని గతంలో నన్ను చంపడానికి ప్లాన్ వేశారని, ఇలాంటి ఆక్రమణలు చేస్తే సహించేది లేదని వారు చేసిన కబ్జాలను వెలికి తీస్తానని మీడియా సందర్భంగా తెలిపారు. కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ మాట్లాడుతూ దళితుడువి అంటూ వ్యంగంగా మాట్లాడుతూ నీకు ఈ కాలనీలో పని ఏముందని రా.. ఒకటో వార్డులో చూసుకోవాలని నాపై దాడి చేశారన్నారు. శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సమక్షంలో చెట్లు నాటే క్రమంలో వెనుక ముందు జరగడం జరిగిందని, తదనంతరం హరీష్ గౌడ్, శివ గౌడ్, మాజీ మేయర్ అనుచర వర్గం రౌడీలతో ఒకసారి గా మాపై మూకుమ్మడిగా దాడి



చేశారని, కార్పొరేటర్లైన మా పైనే ఎమ్మెల్యే సమక్షంలో దాడి చేస్తుంటే సామాన్యులకు ఎక్కడ రక్షణ ఉంటుందని ఆయన ప్రశ్నించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారిక కార్పొరేటర్లగా మాపైనే పథకం ప్రకారమే దాడి చేయడమే కాకుండా రౌడీలతో దాడి చేయించారన్నారు.

**కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం లో మద్దతు తెలుపలేదన్న కక్షతోనే దాడులకు పాల్పడ్డారు**
**మేయర్ లతా ప్రేమ్ గౌడ్**
వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి మొక్కలు నాటుతున్న క్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్ అనుచరులు నాతో దురుసుగా ప్రవర్తించారని కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ అన్నారు. ఈ క్రమంలోనే అక్కడ ఉన్న కార్పొరేటర్లు మహిళా మేయర్ పై దురుసుగా ప్రవర్తించడం ఏంటని ప్రశ్నించడంతోనే ఎమ్మెల్యే అని కూడా చూడకుండా ఆయన సమక్షంలోనే మాజీ మేయర్ మహేందర్ గౌడ్ అనుచరులు దాడికి పాల్పడ్డారన్నారు. అవిశ్వాస తీర్మానంలో మాజీ మేయర్ కు మద్దతు తెలుపలేదని మా కార్పొరేటర్ల పై దాడులు జరిపించారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్పొరేటర్ల పై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేయర్ పేర్కొన్నారు.

## తాండూర్‌లో కురిసిన భారీ వర్షం

**వార్డులన్నీ జలమయం... ఇళ్లల్లోకి చేరిన నీరు.**
తాండూరు జూన్ 30 (జనం సాక్షి) తాండూర్ లో కురిసిన భారీ వర్షానికి పలు వార్డులన్నీ జలమయమయ్యాయి. అదేవిధంగా భారీ వర్షానికి ఇళ్లలో నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఆదివారం తాండూరు పట్టణంలో సాయంత్రం కురిసిన భారీ వర్షానికి 12వ వార్డు శాంతినగర్, ఆదర్శనగర్ పాతకుంట ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం కంటే ముందుగానే సమస్య పరిష్కారానికి మున్సిపల్ సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. తాండూర్ లోని హైదరాబాదు రోడ్డు నుండి వచ్చే వర్షపు వరద వార్డ్ నెంబర్ 12 లో ఎక్కువ ప్రమాదకరంగా మారింది. రాకపోకల కూడా చాలా ఇబ్బందిగా



మారింది. ఆదర్శనగర్ పాతకుంట పార్క్ పనులు కూడా అసంపూర్తిగా ఉండడం ద్వారా పార్కు చుట్టుముట్టు 8 ఫీట్ల డ్రైనేజ్ నిర్మించక పోవడం కూడా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం ద్వారా ప్రజలకు అనేక సమస్యలకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి. మున్సిపల్ చైర్పర్సన్ సంబంధిత అధికారులు చొరచూపి సమస్యలు పరిష్కరించాలని అయావార్డు ప్రజలు కోరారు.



## బిజెఎంసి లో 75 వ వన మహోత్సవం

**రాజేంద్రనగర్, జూన్ 30 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 75వ వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ఆదివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ పి రాజేందర్ రెడ్డికమిషనర్ బి శరత్ చంద్ర లతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నాటిన ప్రతి ఒక్క మొక్కలను సంరక్షించాలని, మొక్కలు మానవాళి మనుగడకు దోహదం చేస్తాయని భావితరాలకు ఆహ్లాదకరమైన మంచి వాతావరణం ప్రాణ వాయువు ను అందిస్తాయని ప్రతి ఒక్కరు జీవితంలో కనీసం 10 మొక్కలైనా నాటాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్లు సాగర్ గౌడ్, చంద్రశేఖర్ , శ్రీనాథ్ రెడ్డి, కో-అప్షన్ సభ్యులు , పిఎసిసి చైర్మన్ రాందాస్, నాయకులు సురేష్ గౌడ్ ,పాపయ్య యాదవ్ పాల్గొన్నారు.

## నార్సింగి ప్రజా పరిషత్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**రాజేంద్రనగర్, జూన్ 30 (జనం సాక్షి)**
అపురూపం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అని నార్సింగి ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ లోని పూర్వ విద్యార్థులు 2003-2004 సంవత్సరంలోని 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత అప్పటి ఉపాధ్యాయులను సమ్మేళనానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు అందరూ 20 ఏళ్ల తర్వాత ఒకచోట కలవడంతో అప్పటి మధుర జ్ఞాపకాలు చిలిపి చేష్టలు తీపి కబుర్లు చెప్పుకున్నారు. సంతోషంగా ఆడి పాడి అలనాటి జ్ఞాపకాలను నెంబర్ వేసుకున్నారు. అప్పట్లో చదువుకున్నవారు కొందరు వ్యాపారాల్లో కొందరు రాజకీయాలలో, కొందరు ఉపాధ్యాయులుగా మరికొందరు ప్రైవేట్ సంస్థలో, ఇంకొందరు స్థిరాస్తి వ్యాపారాలలో ఉన్నామంటూ ఒకరినొకరు కౌగలించుకొని, కరచాలనం చేసుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాలు శివ శంకర్,రాములు,మాణిక్ లాల్ లను గురువుగా పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులుగా మజీ సర్పంచ్ గంగని హరికృష్ణ, మల్లేష్ యాదవ్, జెల్లి మహేందర్, శ్రీశైలం,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**ఉత్సాహంగా 5కే రన్ : చైర్మన్ చంద్రారెడ్డి**



**కీసర, జూన్ 30 (జనంసాక్షి) :** నాగారం మున్సిపాలిటీ లోని టైగర్ కబ్స్ తైక్వాండో అకాడమీ ఫౌండర్ అండ్ కోచ్ గోక శివ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ 5కే రన్నింగ్ నాగారం సత్యనారాయణ కాలనీ నుంచి బండ్లగూడ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి పహాజరై, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. 5కే రన్ పోటీలు ద్వారా, యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యవంతమైన జీవన విధానం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రంలో 80 మంది క్రీడాకారులు, వివిధ కాలనీల నుంచి పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం





- "డాక్టర్స్ డే" సందర్భంగా ట్రినిటీ హాస్పటిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
- డాక్టర్లు ఎస్ డి ఎస్ రాజు, తెన్నేటి ప్రగతి

**కీసర, జూన్ 30 (జనంసాక్షి)**
డాక్టర్స్ డే పురస్కరించుకొని దమ్మాయిగూడ ట్రినిటీ హాస్పటిల్ ఆధ్వర్యంలోఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా డాక్టర్ ఎస్ డి ఎస్ రాజు, డాక్టర్ తెన్నేటి ప్రగతి లు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెడికల్ క్యాంప్ ని ఉద్దేశించి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు అవసరం అన్నారు. ఇప్పుడు వర్షాలు పడటం మొదలైంది. కాబట్టి ప్రతి ఒక్కరు దోమల గురించి చాలా జాగ్రత్తగా ఉండాలి. పరిసరాలలో నీరు నిలువ లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి చూసుకోవాలి. అపరిశుభ్రం ఉండడం వల్లన దోమలు తయారై డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. వర్షాలవల్ల నీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుంది. కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కావున ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్, థైరాయిడ్, అవసరమైన వారికి స్కానింగ్ పరీక్షలు మొదలగు పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హాస్పిటల్ వైద్య సిబ్బంది స్టాఫ్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ శివ సహస్రనామ స్తోత్రం పారాయణం



**తాండూరు జూన్ 30(జనంసాక్షి) :**వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ సమీపంలోని చెరువెంటి ఈ శ్వరఆలయంలో ఆదివారం శ్రీ శివ సహస్రనామ స్తోత్ర పారాయణం సమితి ఆధ్వర్యంలో 13వ వార్షికోత్సవ అద్యాత్మిక కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ శివ సహస్రనామ స్తోత్ర పారాయణం సమితి 13వ వార్షికోత్సవం లో బాగంగా పలు ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా పారాయణ సమితి సభ్యులకు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన పరమేశ్వరునికి మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించి భక్తి చాటుకున్నారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో శ్రీ శివ సహస్రనామ స్తోత్రం పారాయణం సమితి సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం, జూన్ 30( జనం సాక్షి)**
యాచారం మండలం మేడిపల్లి నక్కర్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-2009 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయలు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల తర్వాత పూర్వవిద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడాన్ని మించిన ఆనందం ఇంకోటి లేదని, స్కూల్లో చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటే ఆ మధురానుభూతులే వేరు అంటూ మాట్లాడిన తీరు ఆనందభాష్పాలను కలిగించిందని అన్నారు... చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునేందుకు పాఠశాలకు అవసరమయ్యే మీ వంతు సహకారం అందిచలని ఉపద్యాయులు అన్నారు.. పూర్వ విద్యార్థులు వారి యొక్క జ్ఞాపకలు గుర్తు చేసుకుంటూ.. వారు చదువుకున్న పాఠశాలకు సామాగ్రి లేదా నగదు రూపంలో విద్యార్థులకు ఆ పాఠశాల కు ఉపయోగపడే విధంగా మేము ముందుంటామని అన్నారు. అనంతరం గురువులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి,జూన్30 (జనంసాక్షి)**
గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని యాదవ్ నగర్ లో గల శ్రీ మహాలక్ష్మి దేవాలయం ఐదవ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ప్రధానాచార్యులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,శ్రీ లీలా,శ్రీ రామ్, లక్ష్మణ్,బిఆర్ఎస్ నాయకులు రాము యాదవ్,భైరు అనిల్,మల్లేష్ యాదవ్, నాగేష్ గౌడ్, నర్సింగ్,నర్సింగ్ రావు స్థానిక కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు పంట పెట్టుబడి సాయంపై యాచారం రైతు వేదికలో ప్రజాభిప్రాయ సేకరణ

### సహకార సంఘం చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూన్ 30 ( జనం సాక్షి):** ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు పంట పెట్టుబడి సాయంపై (రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా) ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి అధ్యక్షతన రైతులతో అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ సుకన్య, జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, సహకార సంఘం డిప్యూటీ రిజిస్టర్ ఆడిట్ ఆఫీసర్ నాగలింగాచారి పాల్గొని రైతుల ద్వారా అభిప్రాయ సేకరణను తెలుసుకున్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ.. దేశానికి వెన్నెముక రైతు అని ప్రభుత్వాలు చెబుతున్నా రైతన్న సంక్షేమం కోసం రైతు పంట పెట్టుబడి సాయం కోసం కచ్చితంగా పది ఎకరాల వరకు పంట పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని రైతులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. చైర్మన్ మాట్లాడుతూ.. నిబంధనలేవీ లేకుండా రైతులు కోరినట్లుగానే గుంట భూమి నుండి పది ఎకరాల భూమి వరకు ఆయా సీజన్లలో నిర్దిష్టమైన సమయానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తే రైతుల సంతోషపడతారని తద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. నాగలింగాచారి మాట్లాడుతూ ఒక్కో రైతు వారిగా అభిప్రాయాలను స్వీకరించామని అభిప్రాయాల మేరకు నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, డైరెక్టర్లు ఐలయ్య, పురుషోత్తం రెడ్డి, మాధవి, మక్కపల్లి స్వరూప, సీఈవో నాగరాజు, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ తోపాటు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జులై 5న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయండి



**ఇబ్రహీంపట్నం, జూన్ 30 (జనం సాక్షి):-**
యాచారం మండల కేంద్రములో గల వికలాంగుల భవనములో వి హెచ్ పి ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు మహ్మద్ సలీం అధ్యక్షతన సమావేశము జరిగింది. ఈ సమావేశానికి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామిని కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని డిమాండు చేశారు. వికలాంగులకు,6వేలు వృద్దులు, వితంతువు లకు, ఒంటరి మహిళలకు, 4వేలు పెంచుతానని చెప్పి 6 నెలలు గడుస్తున్న ఇప్పటికి ఎటువంటి ప్రకటన చేయకపోవడాన్ని నిరసిస్తూ మందక్రిష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు జులై 5న కలెక్టరేట్ల ముందు వేలాది మంది ఆసరా పించన్ దారులతో ధర్నా నిర్వహించి,అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే జులై 6నుండి 16వరకు మండల కేంద్రాలలో నిరవదిక దీక్షలు చేపట్టి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. జులై 5న జరిగే కలెక్టరేట్ల ముందు జరిగే ధర్నాను ప్రతి గ్రామం నుండి వందలాది మంది పించన్ దారులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి యాచారం జంగయ్య,మండల అధ్యక్షులు మహ్మద్ సలీం, మండల నాయకులు కొమ్ము రాములు,శ్రీనివాస్,అత్తిరాం,దశరథ,జాల మల్లేష్, బ్రహ్మ చారి,ముస్తాపా, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు,ను కలిసిన ఉప్పల వెంకటేష్

- బీఆర్ఎస్ పార్టీ,తాజా రాజకీయాలపై సుదీర్ఘ చర్చ
- పార్టీ బలోపేతం చేయాలని హరీష్ రావు సూచన



**కడ్తాల్/తలకొండపల్లి జూన్ 30 (జనంసాక్షి):**
బిఆర్ఎస్ పార్టీ ట్రబుల్ షూటర్,తెలంగాణ మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు,ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు తాజా రాజకీయ అంశాలను వెంకటేష్,హరీష్ రావు తో చర్చించారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని క్యాడర్ను బలోపేతం చేయాలని ఉప్పల వెంకటేష్ కు హరీష్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,కొమ్ము శ్రీనివాస్ యాదవ్,నరేష్ గౌడ్,ప్రశాంత్,కోటేష్,బుచ్చిబాబు,తదితరులు ఉన్నారు.

# ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం





- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా
- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిడి వేణుగోపాల్ రెడ్డి
- ఘనంగా తట్టిఅన్నారంలో బాలసుబ్రహ్మణ్యం 78 వ జయంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం, జూన్ 30 ( జనం సాక్షి ) :** ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ప్రముఖ సంగీత గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 78 వ జయంతిని పురస్కరించుకొని శనివారం రాత్రి రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టిఅన్నారంలోని స్పందన సొసైటీ బాయ్స్ అండ్ గర్ల్స్‌లో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిడి వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ గృహంలో ఉన్న ప్రతి ఒక్క చిన్నారులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. కింది స్థాయి నుంచి తన ప్రస్థానం ప్రారంభించి తన చివరి దశలో కూడా ప్రపంచంలోనే అత్యుత్తమ గాయకుడిగా ఎదిగిన ఆయన స్ఫూర్తి ఎంతో గొప్పదని కొనియాడారు. జీవితంలో ఎవరికీ పేరు ప్రత్యేకతలు కష్టపడకుండా రావని కిందిస్థాయి నుండి ఎదిగి తన విజయాన్ని సమాజానికి ఆదర్శంగా సూచించిన జీవన విధానం ఎస్పీదని అన్నారు. నిజంగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చిన్ననాటి నుండి ఎన్నో కష్ట,నష్టాలను ఎదుర్కొని గొప్ప గాయకుడిగా ఎదిగారని గుర్తు చేశారు. ఎస్పీ స్ఫూర్తి, త్యాగం, గొప్పదని వివరించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిడి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎస్పీ బాలసుబ్రమణ్యంలా గొప్పగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించారని గుర్తు చేశారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేశారు. అనంతరం నిర్వహకులు ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల శ్రీనివాస్ గుప్తా, చామ సంపూర్ణ విజయ శేకర్ రెడ్డి, దేవిడి వేణుగోపాల్ రెడ్డి, తదితరులను వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపల్ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిడి వేణుగోపాల్ రెడ్డి, న్యూమరాలజిస్ట్ దైవజ్ఞ శర్మ, స్పందన హోమ్స్ నిర్వాహకులు ఉత్తమ్ కుమార్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# సేవా ముసుగులో అక్రమ వెంచర్లు, అక్రమ నిర్మాణాల తతంగం

**శంషాబాద్, జూన్ 30 (జనంసాక్షి ) :** శంషాబాద్ లొ అక్రమ వెంచర్లు బహుళ అంతస్తుల నిర్మాణదారులు బరితెగించారు. శంషాబాద్ మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోని ఇరామ్ సమీపంలో అక్రమ వెంచర్, అందులోనే భారీ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ట్రిబుల్ వన్ జీవో నియమాలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు దానికి తోడుగా టౌన్ ప్లానింగ్ అధికారుల ఇంటి నంబర్లు ఇవ్వడంతో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. జోరందుకోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా మారింది. ఓ స్థిరాస్తి వ్యాపారి గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాజకీయ నేతలకు అంటకగుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చేరువయ్యారు, అదే సేవా ముసుగులో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇరామ్ సమీపంలోని నియమాలకు విరుద్ధంగా సుమారు 10 ఎకరాల అక్రమ వెంచర్ చేసిండు. శంషాబాద్ లో వెంచర్లకు అనుమతి లేదు. అన్నీ తెలిసిన సేవ అనే ముసుగులో అక్రమ వెంచర్ వేసి అందులో అక్రమ నిర్మాణాలకు దోహదపడుతు. ఈతతంగానికి సూత్రధారి అతని. పాత్రధారులు ప్రజా ప్రతినిధులు వారి అండదండలతో తతంగమంతా కొనసాగింది. పది ఎకరాల్లో వెంచర్ వేసి అందిన కాడికి దండుకుంటూ పలాయనం చిత్తగిస్తారు. గజాల లో భూమి రిజిస్ట్రేషన్ కు అనుమతి లేకపోవడంతో, గుంటల చొప్పున క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. వెంచర్లో ప్లాట్లు కొన్న వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇంటి నంబర్ల కోసం నిర్మాణదారుడు మున్సిప ల్ కార్యాలయంచుట్టూ ప్రదక్షిణలు చేస్తూన్నారు.

ఇంతమందిని ఇబ్బంది పెడుతూ అన్ని తెలిసినా సేవ అనే ముసుగులో అక్రమ వెంచర్లో భారీగా సెల్లర్లు, బహుళ అంతస్తుల నిర్మాణాలు మున్సిపల్ అధికారుల చొరవతోనే జరుగుతున్నాయి అంటూ స్థానికులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించా లని కోరారు. లేకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీలో ఇప్పటికైనా కొనుగోలుదారులు 111 జీవోలు అక్రమ వెంచర్లపై జాగ్రత్త ఉండాలన్నారు.

**టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య ధోరణితో.**

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య ధోరణితోనే అక్రమ వెంచర్లు, అక్రమ నిర్మాణాలు, బహుళనిర్మాణాలు పుట్టగొడుగుల్లా రోజురోజుకు పెరుగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై కొరడా జూలిపించవలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంటి నెంబర్లు ఇవ్వడంతో వెంచర్లు చేసే వారి సంఖ్యపెరిగిపోతుంది. మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతూ జేబులు నింపుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి సహకరించి అనుమతులు లేని చోట నిర్మాణాలపై కొరడా జూలిపించాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ భూమిలో యదేచ్చగా రియల్ దందా

రైతులు ఎన్నిసార్లు 24 సర్వే నంబర్ లావుణి భూమి ఎలా రిజిస్ట్రేషన్ అయిందని వాపోతున్నారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు సంబంధిత క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఉన్నాయంటూ రెవెన్యూ అధికారులు వచ్చిన వారికి దురుసుగా సమాధానం చెప్తున్నారాని శంకరాపుర్ ప్రజలు వాపోతున్నారు. 111 జీవోలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ భూమిని రోడ్డుగా వాడుకుంటూ రోడ్డుకు ఇరువైపులా కరెంటు స్తంభాలు ఏర్పాటుచేశారు. ఇంత యదేచ్చగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారంటే రెవెన్యూ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని స్థానికులు చెవులు కొరుక్కుంటున్నారు. 24 సర్వే నెంబర్ ధరణి ఫోర్టల్ లో నిషేధిత జాబితాలో ఉన్న రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ఫిర్యాదు చేసిన క్లియరెన్స్ ఉందంటూ దురుసుగా సమాధానం చెబుతున్నారని శంకరాపూర్ గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. నిషేధిత జాబితాలో ఉన్న 24 సర్వే నంబర్లు కేవలం ఒకరికి మాత్రమే క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఎలా వస్తాయని, నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నెంబర్లును రిజిస్ట్రేషన్ చేయించిన సూత్రధారి ఎవరు? పాత్రధారులు ఎవరనే దానిపై శంకరాపూర్ ప్రజలు ఆర్డిఓ, కలెక్టర్కు, ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామన్నారు.

**50 సంవత్సరాల క్రితం తమకు పట్టాలిచ్చారు, రైతులు.**

50 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన దళితులకు మరి కొంతమంది పేదవారికి లావుణి భూమి సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. భూములలో గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాం. గత కొన్ని రోజుల క్రితం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు బడాబాబులు వచ్చి కొందరి రైతులను భయభ్రాంతులకు గురి చేశారు. మికు ఇచ్చిన లావుణి భూములను అమ్ముకుంటే ప్రభుత్వం గ్రామంలో ఎంక్వయిరీ చేసి భూములను తిరిగి ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పి భూములు కలవారికి ఎంతో కొంత ఇచ్చి భూములను తీసుకున్నారు. తమ భూములను లాక్కొని కబ్జా చేస్తున్నారని రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వ భూమిలో రోడ్డు వేసి తమ లావుణి భూమిలో వెంచర్ చేస్తున్నారని వారిని వారించినా పోలీసులతో తమను భయపెట్టిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే సత్యం భార్య దశదిన ఖర్మలో పాల్గొన్న ప్రముఖులు



**శామీర్ పేట్ (జనంసాక్షి ):** అంతాయిపల్లిలోని ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి కీ.శే మేడిపల్లి రూపాదేవి దశదిన కర్మ కార్య క్రమంలో ప్రముఖ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్ల వంశీచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు,టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి నేరెళ్ల శారద,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,శామీర్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాష్కి శంకర్ గౌడ్,తూంకుంట మున్సి పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా గుర్రాల అనంతమ్మ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ప్రారంభం



**బషీరాబాద్, జూలై 30 (జనం సాక్షి) :** బషీరాబాద్ మండల పరిధిలోని కోర్విచెడ్ గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన గుర్రాల అనంతమ్మ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ను ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కళ్యాణ మండపం యజమాని గుర్రాల తిరుపతి రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి,వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి,శంకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి ప్రజావాణి

**నియోజకవర్గ అన్ని మండలాల పరిధిలో ప్రజావాణి : ఆర్డీవో యం. శ్రీనివాసరావు.**



**తాండూరు జూన్ 30(జనంసాక్షి)** ప్రజా సమస్య లు పరిష్కరించేందుకు ప్రతి సోమవారం తాండూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో యం. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం, అన్ని మండలాల ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాలు ఇకనుండి యధావిధిగా నిర్వహిస్తున్నట్లు వేల్లడించారు. కావున తాండూరు డివిజన్లోని ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగల రన్నారు.డివిజన్ స్థాయి అధికారులు ఆర్డీవో కార్యాలయంలో పాల్గొనాలని అదేశించారు. మండలస్థాయి అన్ని శాఖల అధికారులు మండలస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని. గైర్హాజరైన అధికారులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# గౌతమ్ నగర్ లో ఎమ్మెల్యే విశృత పర్యటన.



**మల్కాజిగిరి,జూన్30 (జనంసాక్షి)** గౌతమ్ నగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డివిజన్ లోని పలు కాలనీలలో విశృతంగా పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గౌతమ్ నగర్ డివిజన్ కాలనీ సంక్షేమ సంఘాల వారికి క్రీడా సామాగ్రిని అందజేశారు.యాదవ నగర్ లోని మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకులు,ఉద్యమకారులు జేఏసీ వెంకన్న ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా విషయాన్ని తెలుసుకొని ఆయనను పరామర్శించారు.అనంతరం గౌతంనగర్ డివిజన్ లోని పలు కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను స్థానికులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని అధికారులతో చర్చించి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాముయాదవ్,బైరు అనిల్, నాగేష్ గౌడ్,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాల సేవలకు గుర్తింపు

**డాక్టర్ సత్యగౌడ్‌కు ఎన్టీఆర్ అవార్డు.. నందమూరి రూప చేతుల మీదుగా..**

**హోటల్ దసపల్లా ఎన్టీఆర్ అవార్డ్స్ మహోత్సవం**

**ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు**

**కీసర, జూన్ 30 (జనంసాక్షి) :** వైద్యరంగంలో చేస్తున్న ఉచిత వైద్య శిబిరాల కార్యక్రమాలను గుర్తించి ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డులు అందజేత. హైదరాబాద్ దసపల్లా హెూటల్ లో ఆదివారం ఘనంగా ఎన్టీఆర్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు నందమూరి మోహన్ కృష్ణ, నందమూరి రూప హాజరయ్యారు. డాక్టర్ నెట్ బృందం వైద్యరంగంలో చేస్తున్న ఉచిత వైద్య శిబిరాల కార్యక్రమాలను గుర్తించి, వారికి ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డులు లభించాయి. అవార్డులలో భాగంగా డాక్టర్ సత్యగౌడ్



రాచమళ్ళ చేస్తున్న ఉచిత వైద్య సేవలను గుర్తించి, నందమూరి రూప చేతుల మీదగా ఎన్టీఆర్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్, నందమూరి మోహన్ కృష్ణ, నందమూరి రూప, అద్దంకి దయాకర్ రావు, గంగాపురం పద్మ, గౌడ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్న రామకృష్ణ గౌడ్, రాచమళ్ళ పోతురాజు గౌడ్, దుర్గా ప్రసాద్ గౌడ్, గౌడ కులస్తులు, బంధువులు, శ్రేయోభిలాషులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ వాహనాలను అనుమతించండి

**డిప్యూటీ మేయర్‌కు లారీ అసోసియేషన్ సభ్యుల వినతి**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** విజయ డైరీలో ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్న మినీ లారీ అసోసియేషన్ యూనియన్ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డికి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు మొదటి శోభన్‌రెడ్డిని తార్నాకలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యల మీద వినతిపత్రం అందజే శారు. విజయ డైరీ యాజమాన్యం ట్రాన్స్ పోర్ట్‌కై 2012 మోడల్ వాహనాలను మాత్రమే ఉపయోగించాలని నిర్ణయించిన నేపథ్యంలో, మినిలారీ అసోసియేషన్ సభ్యులు 2010 మోడల్ వాహనాల వాడకాన్ని అనుమతించేలా ప్రతిపాదానను డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. వెంటనే జనరల్ మేనేజర్ తో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూసి అవసరమైతే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ ఇబ్బందులలో అండగా ఉంటున్న డిప్యూటీ మేయర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మినీ లారీ అసోసియేషన్ యూనియన్ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గ్రీన్ డే



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆకుపచ్చ శ్రేయస్సు, సామరస్యం రంగు మా శాంతినికేతన్ ఉన్నత పాఠశాల యందు గ్రీన్ డే ని చాలా బాగా ఉత్సాహంగా జరుపుకున్నామని డైరెక్టర్ ఏ శశిపాల్‌రెడ్డి తెలిపారు. మా చిన్నారులు వివిధ దుస్తులు ధరించి వచ్చారని, ఆకుపచ్చ రంగు ప్రాముఖ్యత, మన జీవితాలపై దానికి సానుకూల ప్రభావాల గురించి వారు తెలుసుకున్నారు.

# మాధురికి నివాళులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తార్నాక డివిజన్‌లోని సాయినగర్ కాలనీకి చెందిన జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతుల అనుచరురాలు మాధురి అనే మహిళా దురదృష్టవశాత్తు మరణించగా వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిత్తశుద్ధి కలిగిన కార్యకర్తగా ప్రతీ కార్యక్రమంలో ఎంతో చురుగ్గా పాల్గొనేది అని, ఆత్మీయ అనుచరురాలిగా మాధురితో ఉన్న బంధాన్ని గుర్తు చేసుకుని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## పింకి రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లో 'క్యూబిక్' స్టోర్ ప్రారంభం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** సంప్రదాయం, ఆధునికతకు పేరుగాంచిన సరికొత్త వస్త్ర ప్రపంచం 'క్యూబిక్' స్టోర్‌ను హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ లో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త పింకీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయం, ఆధునికతకు ఈ స్టోర్ అద్దం పడుతుందన్నారు. నాణ్యమైన వస్త్రాలను, సరసమైన ధరలకు వినియోగదారులకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా క్యూబిక్ యజమాని గురీందర్ సింగ్ మాట్లాడుతూ లగ్జరీ, స్టైల్ కు క్యూబిక్ పెట్టింది పేరన్నారు. ఇది రెండో స్టోర్ అన్నారు. 2011లో బృందా సచ్‌దేవ్ తో కలిసి ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత ఎలాహె హిప్టూలా, ప్రముఖ వ్యాపారవేత్త సుధా రెడ్డి పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ప్రజల కల సాకారం

- **ప్రత్యేక శ్రద్ధ, చొరవ తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు**
- **జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ సివిల్ ఏరియాను జిహెచ్ఎంసిలో విలీనం చేసే ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఐఎన్టీయూసి రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కంటోన్మెంట్ ఏరియాలో నివసించే ప్రజలు ఎన్నో ఏళ్ల నుండి ఇబ్బందులకు గురై కనీసం మౌలిక వసతులు లేక సమస్యలు ఎదుర్కొన్నారని, అక్కడి ప్రజలు చిరకాల కోరిక నెరవేరిందన్నారు. పదేళ్ల నుండి కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని ఎన్నో లేఖలు మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. అయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి తొందరగా సివిల్ ఏరియాను జిహెచ్ఎంసి విలీనం చేయడానికి ముందుకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. కంటోన్మెంట్ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చిన ముఖ్యమంత్రి రక్షణ మంత్రికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు డిప్యూటీ మేయర్ దంపతులు మోతె శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు ఇప్పటినుండి కనీస వసతులు సౌకర్యాలు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిహెచ్ఎంసి తమవంతు బాధ్యతను నెరవేర్చేందుకు ముందుంటుందని వ్యక్తం చేసారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా జిహెచ్ఎంసికి అన్నివిధాలా ఆర్థిక సామాజిక అవసరాలను తీర్చేందుకు అధిక ప్రాధాన్యత నివ్వాలని ఆమె తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

## మంత్ర ముగ్ధం 'మన్యం వీరుడి' నృత్య రూపకం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** 'మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు' భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులలో మహెూన్నత వ్యక్తి. ఆ మహనీయుడి జీవిత కథను ప్రఖ్యాత నర్తకి, పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ దర్శకత్వం వహించిన నృత్యరూపకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ నృత్య రూపకాన్ని 'శతాబ్ది, వార్షికోత్సవ వేడుకలలో' భాగంగా డ్యాన్స్ థియేటర్ ప్రొడక్షన్ నిర్మాణంలో భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, శంకరానంద కళాక్షేత్ర ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ప్రదర్శించారు. ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య అద్భుత ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది.

